# Eenadu

## అంగన్‌వాడీల్లో ఖాళీల భర్తీకి అనుమతి

**ఈనాడు-అమరావతి:** రాష్ట్రంలో అంగన్‌వాడీల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కమిషనర్ చక్రవర్తి ఈ మేరకు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లకు మంగళవారం లేఖలు రాశారు. జిల్లాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఐసీడీఎస్‌లో ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు విడుదల చేయాలని ఆదేశించారు. సాధారణంగా అంగన్‌వాడీ సిబ్బంది ఖాళీల భర్తీకి జనవరి, జూన్ నెలల్లో నియామక ప్రకటనలు చేస్తారు. అంగన్‌వాడీలకు ఉద్యోగ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాలుగా నిర్ణయించినప్పటి నుంచి ఖాళీలు ఏర్పడుతుండటంతో ప్రభుత్వం ఎప్పటికప్పుడు వెంటనే భర్తీ చేయాలని ఆదేశించింది. మూడో జోన్ పరిధిలోని గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 194 కార్యకర్తలు, 700 సహాయకుల పోస్టులను భర్తీ చేయనున్నారు.